2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు

భైరి నరేష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

భీమదేవరపల్లి/ఐనవోలు/ఆత్మకూరు/ఎల్కతుర్తి/పరకాల: అయ్యప్పస్వామి జననం గురించి అనుచితంగా మాట్లాడి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన భైరి నరేష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ అయ్యప్ప స్వాములు శనివారం భీమదేవరపల్లి, ఐనవోలు, ఆత్మకూరు, ఎల్కతుర్తి, పరకాల మండల కేంద్రాల్లో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అతనిపై వెంటనే పీడీ యాక్ట్‌ను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నరేష్‌పై కేసు నమోదు చేయాలంటూ పిటిషన్ అందించారు.

ఎండిన చెట్టు తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..

శాయంపేట : తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎండిపోయిన చెట్టును శనివారం తహసీల్దార్ చల్లమల్ల రాజు ఎట్టకేలకు సిబ్బంది, కర్రకోసే వారితో తొలగించారు. 'మీదపడితే ప్రాణాలు గోవిందా' కథనం సాక్షిలో ప్రచురితమైన విషయం విదితమే. కథనానికి స్పందించిన అధికారులు, శనివారం సిబ్బందితో ఎండిపోయిన చెట్టును తొలగించారు. కార్యాలయానికి వచ్చే వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఆర్థిక సాయం అందజేత

భీమదేవరపల్లి : మండలంలోని వంగర గ్రామ కారోబార్ గజ్జెల సంజీవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి కారోబార్‌ల సంఘం ఆధ్వర్యంలో రూ.10వేలు అందించారు.

మల్లన్న పాదాల చెంత పాము

ఐనవోలు : మండలంలోని సింగారం కోటగండి వద్ద ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి పాదాల గుడిలో శనివారం ఉదయం గంట పాటు పాము ఆలయంలో ఉంది. ఉదయం గుడి వద్దకు వెళ్లిన భక్తులు ఆలయంలో పాము ఉన్న విషయాన్ని గమనించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆలయం వద్దకు చేరుకుని పామును చూసి కొబ్బరికాయలు కొట్టారు. తలుపులు తెరువడంతో బయటకు వెళ్లిపోయింది.